W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



16-2-2026

వరంగల్



# స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్‌లోకి

## కండువా కప్పి స్వాగతించిన మంత్రి పొంగులేటి

మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో పోటీ చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటడంతో కాంగ్రెస్ పార్టీకి ఊహించని విధంగా షాక్ తగిలింది. దీంతో బిఆర్ఎస్‌కు 6 స్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ 5 స్థానాలు గెలుచుకుంది. వీరితోపాటు కాంగ్రెస్ నుండి టికెట్ ఆశించి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నేతావత్ శిభారాణి, రాజేందర్ గెలుపొందారు. దీంతో దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది.



06

# హరహర మహాదేవ

## శివ నామస్మరణతో మార్మోగిన ఓరుగల్లు

| | | |
|---|---|---|
| వేయిస్తంభాల గుడికి వెల్లువెత్తిన భక్తులు | శివాలయాలు సందర్శించిన మంత్రి కొండా సురేఖ | వేయిస్తంభాల గుడిలో ఎంపీ కడియం కావ్య ప్రత్యేక పూజలు |

### శివాలయాలు సందర్శించిన వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

### రుద్రేశ్వరుడికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పూజలు

మహా శివరాత్రి వేళ.. ఓం నమశ్శివాయ నినాదాలతో శివాలయాలన్నీ మార్మోగాయి. శివనామస్మరణతో ఓరుగల్లు భక్తిపారవశ్యంతో మునిగిపోయింది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయం, శ్రీ కాశీవిశ్వేశ్వర ఆలయం తో పాటు రంగనాథ స్వామి ఆలయం, స్వయంభూ శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, శ్రీశ్రీశ్రీ దుర్గేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేకంగా శివలింగాలకు భక్తిశ్రద్ధలతో పంచామృతాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పలు ఆలయాలను సందర్శించారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య చారిత్రక వేయిస్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. రుద్రేశ్వరుడికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహా, వరంగల్ బ్యూరో

# అక్షర చిట్ ఫండ్స్ డైరెక్టర్ అరెస్ట్



## అమెరికాకు పారిపోతుండగా అదుపులోకి

- కోర్టులో హాజరు.. రిమాండ్‌కు తరలింపు
- పెట్టుబడిదారుల నుంచి లక్షలు స్వాహా చేశారనే ఆరోపణలు
- సుబేదారి పోలీసుల ఆపరేషన్ సక్సెస్
- ఆర్థిక లావాదేవీల పై కొనసాగుతున్న దర్యాప్తు

చిట్ ఫండ్ ల పేరుతో కొంతమంది యజమానులు ప్రజలను మోసం చేస్తూ చీటీ ఎత్తిన తరువాత పెట్టుబడిదారులను నిండా ముంచుతున్నారు. గడువు తీరాక చిట్ ఫండ్ యజమానులు కొందరు డబ్బులు లేవని కొంతమంది బాధితులకు పనికిరాని ఫ్లాట్లను కూడా అంటగడుతున్నారని కొంతమంది బాధితులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు కొందరు అధికారులు వారికి మద్దతుగా నిలడంపై గతంలో అనేక విమర్శలు బహిరంగంగా వినిపించాయి. అమాయకపు ప్రజలు కష్టపడి పైసా పైసా పోగుచేసి చీటీలు వేస్తే చిట్ ఫండ్ యజమానులు మాత్రం వారికి అనేక ఆశలు చూపి చివరకు లక్షల నుంచి కోట్లు కొల్లగొట్టడం పరిపాటిగా మారింది.

వరంగల్ ప్రతినిధి, మహా

### ఫలించిన పోలీస్ ప్రత్యేక బృందం ఆపరేషన్

ఫిర్యాదు తో కేసు నమోదు అయిన తర్వాత సంస్థ డైరెక్టర్ శ్రీ విద్య కొంతకాలం వరంగల్‌లోనే ఉండి, అనంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఆమె విదేశాలకు పారిపోయే ప్రయత్నం చేస్తున్నారన్న పక్కా సమాచారంతో లుక్ అవుట్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. బెంగళూరు కు వెళ్లి అక్కడి నుంచి అమెరికాకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే ఆమెను అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. అరెస్టు అనంతరం శనివారం రాత్రి ఆమెను వరంగల్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించిన అనంతరం ఆమెను నర్సంపేట సబ్ జైలు కు తరలించారు. కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.




03



## భోళా శంకరుడి అనుగ్రహం అందరిపై ఉండాలి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

మహాశివరాత్రి పండుగ సందర్బంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేం దర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పలు దేవాలయాలను సందర్శించారు. ముందుగా హన్మకొండలో గల ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయం లో శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యకపూజలు నిర్వహిం చారు,

06



## మున్సిపల్ పోరులో నేడే క్లైమాక్స్

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తాజా రాజకీయాలు చోటుచేసుకున్నాయి దీంతో కొన్నిచోట్ల స్వతంత్ర అభ్యర్థులు గెలుపొం దడం అలాగే మరికొన్ని చోట్ల హంగ్ ఏర్పడడం ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మున్సిపాలిటీలకు చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ల ఎన్నికలు నేడు జరగనున్నాయి.

05



04

## శివాలయాల్లో మంత్రి సురేఖ ప్రత్యేక పూజలు

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## మున్సిపల్ చైర్మన్‌గా బీసీలకు అవకాశం ఇవ్వాలి

### మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రమేష్

**తొర్రూరు,మహా:** తొర్రూరు మున్సిపల్ చైర్మన్ గా బీసీ వర్గానికి చెందిన అభ్యర్థిని నియమించాలని మేధావుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ కూరపాటి రమేష్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బీసీ మేధావుల ఫోరం మరియు బిసి,ఎస్సీ,ఎస్టీ, జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ పదవి బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు.అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం మరియు సమాన హక్కుల పరిరక్షణ దృష్ట్యా బీసీ అభ్యర్థికి అవకాశం కల్పించాలని కోరారు.సోమవారం జరగబోయే చైర్మన్ ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బీసీ వర్గాల గౌరవాన్ని కాపాడే విధంగా అన్ని పార్టీలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ రిటైర్డ్ ప్రొఫెసర్ చందా మల్లయ్య, బీసీ మేధావుల ఫోరం వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డా. కె. వీరస్వామి,బీసీ మేధావుల వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మండల పరశురాములు,నేషనల్ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మెరుగు బాబు యాదవ్, బీసీ నాయకులు కొత్తూరు రమేష్,అన్నపురం వెంకన్న గౌడ్,బూరిశెట్టి అల్లబాబు,కోదునూరు సదాకర్, కుమారస్వామి,సాదు రాములు, డొంక ఐలయ్య, పుప్పాల మధు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహద పడుతాయి

### జిల్లా పరిషత్ పాఠశాల పిడి ప్రవీణ్ కుమార్ రెడ్డి



**తొర్రూరు మహా:** గ్రామీణ ప్రాంత క్రీడాలను ప్రోత్సహించాలని జెడ్పి పిహెచ్ఎస్ పిడి ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం మేరా యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తొర్రూరు మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కి 15 నుంచి 29 సంవత్సరాల యువతి, యువకుల కోసం నిర్వహించిన క్రీడలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రీడలకు విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు.క్రీడలు ఆడడం వల్ల విద్యార్థులకు మేధాశక్తి,శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మేరా యువ భారత్ వాలంటీర్ భానోత్ వీరన్న, ఉపాధ్యాయ పీడీలు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొర్రూరులో ఘనంగా శివరాత్రి వేడుకలు



**తొర్రూర్, మహా:** తోర్రురు పట్టణ కేంద్రంలో ఓంకారేశ్వరు నిలయ ప్రాంగణంలో నెలకొని ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద నాగశుద్ధ చతుర్దశి పురస్కరించుకొని ఆదివారం శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయంలోని అర్చకులు రేణిగుంట్ల శివ, శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం నుండే పంచామృతాభిషేకాలు, మహాశివుని రుద్రాభిషేకం అష్టోత్తర శతనామావళి పూజా కార్యక్రమాలు, భక్తుల గోత్ర నామార్చనలు ,మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. ఈ శివాలయాల వద్ద భక్తుల శివోహం శంభో శంకర ,శివనామాలతో మారుమ్రోగింది. భక్తులు శివనామ స్మరణతో పారవశ్యం చెందారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా ఓంకారేశ్వర నిలయ ప్రాంగణంలో నెలకొన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ శాశ్వత కమిటీ ,నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# కాశిబుగ్గ శివాలయంలో ఎర్రబెల్లి ప్రత్యేక పూజలు

### యువత మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి



**వరంగల్ మహా:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం వరంగల్ కాశిబుగ్గలోని శివాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన భక్తులతో కలిసి పరమశివునికి అభిషేకాలు, అర్చనలు చేసి రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. మహాశివరాత్రి వంటి ఆధ్యాత్మిక పర్వదినాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇవి సమాజంలో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని ప్రదీప్ రావు పేర్కొన్నారు. యువత ఆధ్యాత్మికం వైపు పయనించాలని భారతీయ సంస్కృతిని ఆచరిస్తూ ధార్మిక విలువలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, జిల్లా కార్యదర్శి పైర్ల ఆనంద్, జిల్లా అధికార ప్రతినిధి రత్నం కృష్ణ కిషోర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోమాకుల నాగరాజు, సీనియర్ నాయకులు ప్రభాకర్, గుర్రపు సత్యనారాయణ, రాఘవాచారి, ఆల్లీ అజయ్, మామిడాల సతీష్, కోట సతీష్, బైరి హరీష్, కందుకూరి శ్రీనివాస్, క్రాంతి,ఓని వెంకటేష్ తో పాటు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కౌన్సిలర్లపై తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం



**తొర్రూరు మహా:** తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో ఇటీవల గెలిచిన 9 మంది కౌన్సిలర్ అభ్యర్థులు బి.ఆర్.ఎస్ వెంట ఉన్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. ఆదివారం ఈ విషయమై ఒక వీడియో సందేశాన్ని ఆయన విడుదల చేశారు. ఇందులో దయాకర్ రావు మాట్లాడుతూ 16 మున్సిపాలిటీ స్థానాల్లో తొమ్మిది మెజార్టీ స్థానాలు గెలుచుకున్నామని, ఇందులో నుండి ఇద్దరు అభ్యర్థులు కాంగ్రెస్కు వెళ్తున్నారని దుష్ప్రచారం చేయడం బాధాకరమైన విషయం అన్నారు. ఎక్స్ అఫీషియల్ ఓటును వినియోగించుకునే అవకాశం ఒక ఎమ్మెల్యేకి ఉందని, ఎక్స్ అఫీషియో సభ్యులైన ఎంపీ, రాజ్యసభ సభ్యులు వారి స్థానాల్లోనే నమోదు చేసుకుని ఉన్నారని ,కాంగ్రెస్ వారు తీసుకొచ్చిన ఆలోచనతో వారు కూడా ఓటు హక్కు వినియోగించుకునే విధానంలో లేదని, కేవలం ఎమ్మెల్యే మాత్రమే ఎక్స్ అఫీషియో ఓటు కలిగి ఉందని అన్నారు. తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ కూడా వైస్ చైర్మన్ లు బి ఆర్ ఎస్. కౌన్సిలర్ లు ఉంటారని దయాకర్ రావు తెలిపారు. దీంతో గెలిచిన 9 మంది అభ్యర్థులు బా.రా.స లోనే ఉన్నామని మంత్రి మాజీ మంత్రి దయాకర్ రావు వెంట ఉన్నామని, ఈ తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నామని, మేము ఎట్టి పరిస్థితుల్లో మారట్లేమని వారు కూడా తమ వాయిస్ లో స్పష్టం చేశారు.

FOLLOW: @ANNTELUGU
16-2-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు






# అక్షర చిట్ ఫండ్స్ డైరెక్టర్ అరెస్ట్

**వరంగల్ ప్రతినిధి:** చిట్ ఫండ్ ల పేరుతో కొంతమంది యజమానులు ప్రజలను మోసం చేస్తూ చీటీ ఎత్తిన తరువాత పెట్టుబడిదారులను నిండా ముంచుతున్నారు. గడువు తీరాక చిట్ ఫండ్ యజమానులు కొందరు డబ్బులు లేవని కొంతమంది బాధితులకు పనికిరాని ప్లాట్లను కూడా అంటగడుతున్నారని కొంతమంది బాధితులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు కొందరు అధికారులు వారికి మద్దతుగా నిలడం పై గతంలో అనేక విమర్శలు బహిరంగంగా వినిపించాయి. అమాయకపు ప్రజలు కష్టపడి పైసా పైసా పోగుచేసి చీటీలు వేస్తే చిట్ ఫండ్ యజమానులు మాత్రం వారికి అనేక ఆశలు చూపి చివరకు లక్షల నుంచి కోట్లు కొల్లగొట్టడం పరిపాటిగా మారింది. బాధితులు చీటీ డబ్బులు కోసం వారి ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోతున్నారు. ఈ నేపథ్యంలోనే వరంగల్ నగరానికి చెందిన అక్షర చిట్ ఫండ్స్ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను సుబేదారి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. 2022లో నమోదైన చిట్ ఫండ్ మోసం కేసులో ఆమె ప్రధాన నిందితురాలిగా ఉన్నారు. గత కొంతకాలంగా పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సుబేదారి పోలీసులు బెంగళూరు విమానాశ్రయంలో నాటకీయ పరిణామాల మధ్య అదుపులోకి తీసుకున్నారు. అమెరికాకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలోనే ఆమెను పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## పెట్టుబడిదారుల ఫిర్యాదు కేసు నమోదు

2022లో సుబేదారి పోలీస్ స్టేషన్ లో కొంతమంది పెట్టుబడిదారుల చేసిన ఫిర్యాదులతో శ్రీ విద్య పై మోసం కేసు నమోదైంది. చిట్ ఫండ్ పేరుతో అధిక లాభాల హామీలు ఇచ్చి పలువురు పెట్టుబడిదారుల నుంచి లక్షల రూపాయలు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గడువు పూర్తైన తర్వాత డబ్బులు చెల్లించకుండా కార్యాలయాన్ని మూసివేసి పరారైనట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఫలించిన పోలీస్ ప్రత్యేక బృందం ఆపరేషన్

ఫిర్యాదు తో కేసు నమోదు అయిన తర్వాత సంస్థ డైరెక్టర్ శ్రీ విద్య కొంతకాలం వరంగల్‌లోనే ఉండి, అనంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఆమె విదేశాలకు పారిపోయే ప్రయత్నం చేస్తున్నారన్న పక్కా సమాచారంతో లుక్ అవుట్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. బెంగళూరు కు వెళ్లి అక్కడి నుంచి అమెరికాకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే ఆమెను అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. అరెస్టు అనంతరం శనివారం రాత్రి ఆమెను వరంగల్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించిన అనంతరం ఆమెను నర్సంపేట సబ్ జైలు కు తరలించారు. కేసు పై ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. దీంతో సుబేదారి పోలీసుల ప్రత్యేక బృందం చేపట్టిన ఆపరేషన్ సక్సెస్ అయింది.

## సంస్థ లావాదేవీల పై పోలీసుల దర్యాప్తు

అక్షర చిట్ ఫండ్స్ సంస్థకు సంబంధించిన బ్యాంకు ఖాతాలు, ఆస్తులు, లావాదేవీల పై పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. బాధితుల నుంచి ఇంకా ఫిర్యాదులు రావొచ్చని భావిస్తున్న పోలీసులు, ఎవరైనా మోసపోయి ఉంటే ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. సంస్థలో ఇతర భాగస్వాములు లేదా సహకరించిన వ్యక్తులు ఉన్నారా అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. శ్రీవిద్య అరెస్ట్‌తో బాధితుల్లో కొంత ఊరట కనిపిస్తున్నప్పటికీ, తమ డబ్బులు తిరిగి వస్తాయా లేదా అనే ఆందోళనలో బాధితులు ఉన్నారు. పోలీసుల దర్యాప్తు పూర్తయ్యాక తదుపరి చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈమె అరెస్ట్ ఉమ్మడి జిల్లాలో చర్చనీయంశమైంది. కేసు పురోగతి పై ఇటు బాధితులు అటు ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పోలీసులు కొనసాగిస్తున్న దర్యాప్తులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# బీఎస్‌పి తూర్పు ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ సాదిక్ నియామకం



**వరంగల్ ప్రతినిధి:** బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కె నాగరాజు సయ్యద్ సుల్తాన్ సాధిక్ ను వరంగల్ తూర్పు నియోజకవర్గ జనరల్ సెక్రటరీగా ఆదివారం నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఇన్చార్జి జన్ను అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా సంస్థాగత విస్తరణ దృష్ట్యా, సయ్యద్ సాదిక్ ను వరంగల్ తూర్పు నియోజకవర్గ జనరల్ సెక్రటరీగా 15 ఫిబ్రవరి 2026 నాడు పార్టీ అధికారికంగా ప్రకటించింది. తూర్పు నియోజకవర్గ పరిధిలో పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి, పార్టీ అభివృద్ధి, క్రమశిక్షణ కార్యకర్తల సమన్వయం కోసం కృషి చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలు ప్రజల్లో విస్తరించేందుకు చురుకుగా పనిచేయాలని మీ సేవలు పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్ బి.ఎస్.పి నాయకులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుని కృపాకటాక్షాలు ప్రజలందరి పై ఉండాలి

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్**



**హన్మకొండ మహా:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వడ్డేపల్లి లోని ప్రసిద్ధ రాజరాజేశ్వర స్వామి దేవాలయ శివ లింగానికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ హను మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆ పరమశివుడి కృపాకటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపాల్టీ కార్యాలయాల పరిసరాల్లో నిషేధాజ్ఞలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**మహా వరంగల్ బ్యూరో:** ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ల ఎంపిక నేపథ్యంలో జనగామ, స్టేషన్ ఘనపూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపల్ కార్యాలయ వద్ద భద్రత ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. మున్సిపల్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు ప్రకటించారు. రేపు ఉదయం 6 గంటల నుంచి ఎల్లుండి ఉదయం 6 గంటల వరకు ఇవి అమలులో ఉంటాయని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నేరమని ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.




## శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు పూజలు

**వరంగల్ మహా ప్రతినిధి:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శ్రీ రాజరాజేశ్వర ఆలయం, శ్రీ కాశీవిశ్వేశ్వర ఆలయం తో పాటు రంగనాథ స్వామి ఆలయం, స్వయంభూ శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, శ్రీశ్రీశ్రీ దుర్గేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేకంగా శివలింగాలకు భక్తిశ్రద్ధలతో పంచామృతాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన అన్ని దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ మంత్రిగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పరమ పవిత్రమైన శివరాత్రి సందర్భంగా ఆ పరమేశ్వరుని అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మహాదేవుని అనుగ్రహం కటాక్షం ప్రతి ఇంటి పై నిలిచి భక్తి, శాంతి, ఐశ్వర్యాలను ప్రసాదించాలని మంత్రి కొండా సురేఖ కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఈవో లు,ఆలయాల ధర్మకర్తలు, కమిటీ సభ్యుల తో పాటు కార్పొరేటర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల్ నవీన్ రాజ్, సీనియర్ నేతలు మీసాల ప్రకాష్, మడిపెల్లి కృష్ణ గౌడ్, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఢిల్లీ పోలీసుల తనిఖీలు

**వరంగల్ ప్రతినిధి, మహా:** వరంగల్ జిల్లాలోని నర్సంపేట పట్టణంలోని ఓ మహిళ స్వగ్రామం అయిన లక్నేపల్లిలోని ఆమె ఇంట్లో ఢిల్లీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సదరు మహిళ వివిధ చిరునామాలతో వేర్వేరు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు పాల్పడ్డట్టు పోలీసులు గుర్తించారు. ఢిల్లీలోని ఓ వ్యాపారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు కోసం నర్సంపేటకు వచ్చిన ఢిల్లీ పోలీసుల స్పెషల్ టీం సదరు మహిళ హైదరాబాద్‌లో పబ్ నడిపిస్తున్నట్లు గుర్తించినట్లు సమాచారం. అంతేకాకుండా ఈ కిలాడి మహిళ ఆధార్ కార్డు పై అడ్రస్ లు మారుస్తూ నర్సంపేట హనుమకొండ హైదరాబాద్ పలు ప్రాంతాలు తిరుగుతూ బ్యాంకు ఖాతాలు ఏర్పాటు చేసుకొని సైబర్ మోసాలకు పాల్పడుతూ కోట్ల నగదు బదిలీల ప్రక్రియ కొనసాగించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ లో ఓ వ్యక్తి వ్యాపారంలో సదరు మహిళలు నమ్మి నష్టపోయిన బాధితుడు ఢిల్లీ పోలీసులను ఆశ్రయించడంతో ఈ కిలాడి మహిళ బండారం బయటపడింది. ఈ మహిళ వెనుక ఎవరెవరు ఉన్నారనే కోణంలో ఢిల్లీ క్రైమ్ పోలీసులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది.

# స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్‌లోకి

- ఫలించిన ఎమ్మెల్యే నాగరాజు రాజకీయ ఎత్తుగడ
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి స్వాగతించిన మంత్రి పొంగులేటి



**వరంగల్ మహా:** మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో పోటీ చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటడంతో కాంగ్రెస్ పార్టీకి ఊహించని విధంగా షాక్ తగిలింది. దీంతో బిఆర్ఎస్ కు 6 స్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ 5 స్థానాలు గెలుచుకుంది. వీరితోపాటు కాంగ్రెస్ నుండి టికెట్ ఆశించి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నేతావత్ శిభారాణి, రాజేందర్ గెలుపొందారు. దీంతో దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది. ఇది ఇలా ఉండగా ఈ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలో డీసీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హోరా హోరీగా ప్రచారాలు, లబ్ధిదారులకు సంక్షేమ పథకాల తో పాటు ఓటర్లను ఎన్నో విధాలుగా ప్రలోభ పెట్టిన వీరి ప్రయత్నాలు ఫలించ లేదని వర్ధన్నపేట పట్టణ ప్రజలు తమ ఓట్లతో తెలపకనే తెలిపారు. దీంతో చేసేదేమీ లేక వర్ధన్నపేట పట్టణ మున్సిపాలిటీ పై తాను పట్టు సాధించాలనే సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన రాజకీయ ఎత్తుగడతో 5వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన నేతావత్ శిభారాణి రాజేందర్ ను తిరిగి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించడం తో తన ప్రయత్నం ఫలించింది. దీంతో వెంటనే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆమెను పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా నేతావత్ శిభారాణి,రాజేందర్ మాట్లాడుతూ, 5వ వార్డు ప్రజల ఆదరణతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన తాను, తన సొంత పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలో మా స్థానిక ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో మంత్రి ద్వారా పార్టీలో చేరడం నాకు చాలా సంతోషంగా ఉందని వార్డు అభివృద్ధి మరింత వేగంగా జరగాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో మరలా చేరినట్లు తెలిపారు. 5వ వార్డు పరిధిలోని తండాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ సాధ్యం ప్రజలందరికీ నేను ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అందించాలనే గొప్ప సంకల్పంతోనే నేడు కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతావత్ శిభారాణి, రాజేందర్ కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, బండి చైతన్య రెడ్డి, 5వ వార్డు కాంగ్రెస్ నాయకులు రాందాన్ నాయక్, బావుసింగ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హన్మకొండ మహా:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంను సందర్శించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, దేశంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఎంపీ కి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో ఎంపీ మాట్లాడారు. శివరాత్రి సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో, ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించిన దేవస్థాన సిబ్బందిని అభినందించారు. ఆలయ అర్చకులు, దేవస్థాన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.







# శివాలయాల్లో ప్రత్యేక పూజల్లో మేయర్

**మహా వరంగల్ బ్యూరో:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పరిధిలోని మట్టెవాడ లోని భోగేశ్వర ఆలయం, కాశీబుగ్గ లోని శ్రీ కాశీ విశ్వేశ్వర రంగనాయక స్వామి దేవాలయం తోపాటు హనుమకొండ లోని వేయి స్తంభాల ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రత్యేక అభిషేకాల తో పాటు పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మేయర్ వెంట కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పోరేటర్ బయ్యా స్వామి ఉన్నారు.

# వేయి స్తంభాల గుడిలో వరంగల్ సీపీ ప్రత్యేక పూజలు

**హన్మకొండ మహా:** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హనుమకొండలోని వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న ఆయన, రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీపీ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. పవిత్ర శివరాత్రి నాడు స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సిపి వెంట హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్, ఇతర పోలీసు అధికారులు ఉన్నారు.





# మున్సిపల్ పోరులో నేడే క్లైమాక్స్

- చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు రంగం సిద్ధం
- హంగ్ ఉన్న చోట ఉత్కంఠ..స్వతంత్రులే కింగ్ మేకర్లు
- క్యాంపు రాజకీయాలతో అభ్యర్థులను కాపాడుకునే ప్రయత్నాలు

**మహా వరంగల్ బ్యూరో:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తాజా రాజకీయాలు చోటుచేసుకున్నాయిదీంతో కొన్నిచోట్ల స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందడం అలాగే మరికొన్ని చోట్ల హంగ్ ఏర్పడడం ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మున్సిపాలిటీలకు చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ల ఎన్నికలు నేడు జరగనున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఎన్నికైన కౌన్సిలర్లు ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లను ఎన్నుకోనున్నారు. ఈ ఎన్నికలతో మున్సిపల్ రాజకీయాలకు క్లైమాక్స్ దశకు చేరుకుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 12 మున్సిపాలిటీలు ఉండగా, ఇటీవల వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ 7 మున్సిపాలిటీల్లో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. పరకాల, నర్సంపేట, భూపాలపల్లి, ములుగు, స్టేషన్ ఘన్‌పూర్, డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ బలం బలంగా ఉంది. తొర్రూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఆధిక్యం సాధించింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్ ఎన్నికలు దాదాపు ఏకపక్షంగా జరిగే అవకాశం కనిపిస్తోంది.

## నాలుగు చోట్ల హంగ్... ఉత్కంఠ రేపుతున్న కుర్చీల పోరు

జనగామ, మహబూబాబాద్, కేసముద్రం, వర్ధన్నపేట మున్సిపాలిటీల్లో హంగ్ పరిస్థితులు నెలకొనడంతో చైర్‌పర్సన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారాయి. ముఖ్యంగా జనగామ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు గాను బీఆర్ఎస్ 13, కాంగ్రెస్ 12, సీపీఎం 1, స్వతంత్రులు 4 స్థానాలు గెలుచుకున్నారు. చైర్‌పర్సన్ పీఠం దక్కించుకోవడానికి అవసరమైన 16 ఓట్ల కోసం స్వతంత్రులు, ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓట్లు కీలకంగా మారాయి. ములుగు మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ, చైర్‌పర్సన్ పదవి పై పార్టీ అంతర్గత పోటీ నెలకొంది. నల్లెల్ల స్వాతి, చింతనిప్పుల చంద్రకళ మధ్య పోటీ తీవ్రంగా కొనసాగుతోంది. దీంతో కాంగ్రెస్‌లోనే ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

## క్యాంపు రాజకీయాలు.. అభ్యర్థుల పై పార్టీల నిఘా

హంగ్ పరిస్థితులు నెలకొన్న మున్సిపాలిటీల్లో సభ్యుల మద్దతు కోల్పోకుండా ఉండేందుకు ప్రధాన పార్టీలు క్యాంపు రాజకీయాలకు తెరలేపాయి. కౌన్సిలర్లను రహస్య ప్రదేశాలకు తరలించి, ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు గురికాకుండా కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం గెజిటెడ్ అధికారులను ప్రిసైడింగ్ అధికారులుగా నియమించింది. కోరం పూర్తి అయిన తర్వాతే ఎన్నిక నిర్వహిస్తారు. కోరం లేకపోతే సమావేశాన్ని వాయిదా వేసే అవకాశం ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సిపల్ పీఠాల కోసం రేపు జరగనున్న ఎన్నికలు రాజకీయంగా కీలకంగా మారాయి. ముఖ్యంగా హంగ్ ఉన్న మున్సిపాలిటీల్లో చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా కొనసాగనున్న నేపథ్యంలో చైర్‌పర్సన్ పీఠం ఎవరిని వరిస్తుందన్నది ఆసక్తికరంగా మారిందని చెప్పవచ్చు.

FOLLOW: @ANNTELUGU
15-2-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# భోళా శంకరుడి అనుగ్రహం అందరిపై ఉండాలి



## భోళా శంకరుడి అనుగ్రహం అందరిపై ఉండాలి

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ మహా:** మహాశివరాత్రి పండుగ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పలు దేవాలయాలను సందర్శించారు. ముందుగా హన్మకొండలో గల ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యకపూజలు నిర్వహించారు, అనంతరం వేయిస్తంభాలప ఆలయంలో నిర్వహించిన ఏర్పాట్లను పరిశీలించారు శివరాత్రి సందర్భంగా ఆలయానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఆలయ సిబ్బందికి సూచించారు. అనంతరం హన్మకొండలోని పదవ డివిజన్లో గల శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరాలయంలో స్వామివారిని దర్శించుకుని పండితుల వేద మంత్రోచ్చారణల నడుమ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు. అక్కడ భక్తులకొరకు చేసిన ఏర్పాట్లపై ఆలయ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. తదనంతరం పద్మక్షమ్మ ఆలయానికి వెళ్లి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆ భోళా శంకరుడి అనుగ్రహం అందరిపై ఉండాలని ఈ మహా శివరాత్రి సందర్భంగా ప్రజలందికి ఆరోగ్యం అష్టైశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని తెలిపారు, ఆ తరువాత ఈ రోజు మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గంలోని వేయిస్తంభాల దేవాలయం మరియు సిద్దేశ్వర స్వామి ఆలయనికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని భక్తులందరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామని అన్నారు, భక్తులు అత్యవసరా సమయాల్లో ఉపయోగపడేవిధంగా వైద్య శిబిరాలను కూడ ఏర్పాటు చేశామన్నారు, ఇతరుల ఇబ్బంది కలగకుండా క్యూ లైన్ల ద్వారా అందరూ స్వామి వారిని దర్శించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి నాయిని నీలిమ రెడ్డి , కుమార్తె అల్లుడు డాక్టర్ గోదా విష్ణు వర్ధన్ రెడ్డి మరియు ఆలయాల అధికారులు ప్రధాన అర్చకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

